# KH GOVERNMENT DEGREE COLLEGE : DHARMAVARAM

## Department of History

BEST PRACTICES

1. Open Forum
2. Inspiration Point
3. Board for News Paper Clippings
4. Bulletin Board for Career Guidance
5. Board for Freedom of Expression
6. Circulation of Study material to students using Digital Platforms

Snap shots of **"FREE IAS COACHING TO GIRLS STUENTS"** Programme sponsored by Dr. Lakshmaiah IAS Academy, New Delhi in association with the Dept. of HIstory and Sri Satya Kumar Yadav, Minister for Health, Govt. of A.P.






Dr.Lakshmaiah addressing the gathering




Dr.K.Prabhakar Reddy, Principal motivating the girl students




Felicitation pictures of the Ceremony



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళలకు ఉచిత సివిల్స్ శిక్షణ

## మంత్రి సత్య కుమార్ చొరవతో లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ శిక్షణ

**భూమిపుత్ర ,ధర్మవరం:**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి చొరవతో ఢిల్లీకు చెందిన ప్రముఖ సివిల్స్ కోచింగ్ సంస్థ డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ వారు ధర్మవరంలో అక్టోబర్ 20 న ఆదివారం సంస్కృతి స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉచిత సివిల్స్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీలో ఎన్నో సంవత్సరాలుగా లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ నుండి ఎంతోమంది సివిల్స్ లో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు ధర్మవరం నియోజకవర్గంలో కూడా డిగ్రీ పూర్తి చేసుకున్న యువతుల కోసం అన్ని వసతులతో కూడిన ఉచిత శిక్షణను అందించాలనే తపనతో లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ వారిని సంప్రదించగా వారు ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం కోసం ముందుకు వచ్చారని ఆయన చెప్పారు. ధర్మవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్టోబరు 20, ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఆశావాహులకు సివిల్స్ సర్వీసెస్ పరీక్షకు సంబంధించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు . అభ్యర్థులకు ఒక అర్హత పరీక్ష నిర్వహించి అందులో ఎంపికైన వారికి రెండు సంవత్సరాల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ సంస్థ అధినేత డాక్టర్ లక్ష్మయ్య గారు, ఈ శిక్షణ సంస్థలో చదివి ప్రస్తుతం కళ్యాణదుర్గం సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వినూత్న గారు హాజరవుతున్నారని, కావున ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని డిగ్రీ పూర్తి చేసుకున్న మహిళలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం ధర్మవరంలోని మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి కార్యాలయ సిబ్బంది మల్లికార్జున 7998256789 , నరేంద్ర 94904 42576 లనుఈ నంబర్లపై సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళలకు ఉచిత సివిల్స్ శిక్షణ

## మంత్రి సత్య కుమార్ చొరవతో లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ శిక్షణ కార్యక్రమం



**ధర్మవరం అక్టోబర్ 16:-జనసేన బ్యూరో** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి చొరవతో ఢిల్లీకు చెందిన ప్రముఖ సివిల్స్ కోచింగ్ సంస్థ డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ వారు ధర్మవరంలో అక్టోబర్ 20 న ఆదివారం సంస్కృతి స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉచిత సివిల్స్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీలో ఎన్నో సంవత్సరాలుగా లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ నుండి ఎంతోమంది సివిల్స్ లో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గంలో కూడా డిగ్రీ పూర్తి చేసుకున్న యువతుల కోసం అన్ని వసతులతో కూడిన ఉచిత శిక్షణను అందించాలనే తపనతో లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ వారిని సంప్రదించగా వారు ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం కోసం ముందుకు వచ్చారని ఆయన చెప్పారు. ధర్మవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్టోబరు 20, ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఆశావాహులకు సివిల్స్ సర్వీసెస్ పరీక్షకు సంబంధించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు . అభ్యర్థులకు ఒక అర్హత పరీక్ష నిర్వహించి అందులో ఎంపికైన వారికి రెండు సంవత్సరాల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ సంస్థ అధినేత డాక్టర్ లక్ష్మయ్య ఈ శిక్షణ సంస్థలో చదివి ప్రస్తుతం కళ్యాణదుర్గం సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వినూత్న హాజరవుతున్నారని, కావున ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని డిగ్రీ పూర్తి చేసుకున్న మహిళలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం ధర్మవరంలోని మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది మల్లికార్జున 7998256789 , నరేంద్ర 94904 42576 లను ఈ నంబర్లపై సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

ఈనాడు
epaper.eenadu.net

అమలు అవుతున్న విధానాల్లో సమూల మార్పులు చేయడం, యంత్రాంగంలో ప్రక్షాళన చేయడం చేస్తేనే నేరాలకు అడ్డుకట్ట పడుతుంది.

పాడేశారు. అధి... లారు. దారుణం... మహిళల మెడలో...



ఎంపికైన అభ్యర్థులతో మంత్రి సత్యకుమార్, జిల్లా ఎస్పీ రత్న, తెదేపా ఇన్‌ఛార్జి శ్రీరామ్

# దేశాభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర

**ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే :** దేశాన్ని, కుటుంబాన్ని ముందుకు నడిపించడంలో మహిళలదే కీలకపాత్ర అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. యువతులు సివిల్స్‌లో ర్యాంకు సాధించేలా తర్ఫీదు ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం ధర్మవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దిల్లీకి చెందిన లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ, సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత సివిల్స్ శిక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు 127 మంది డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు హాజరుకాగా, వారందరికీ అర్హత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో 28 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరందరినీ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ దిల్లీ, హైదరాబాద్ ప్రాంతాల్లో సివిల్స్‌లో రెండేళ్లపాటు ఉచితంగా శిక్షణ ఇస్తారు. శిక్షణ కలెక్టర్ వినూత్న, అభిషేక్ (గోవా కలెక్టర్) అభ్యర్థులకు విలువైన సూచనలిచ్చారు. అనంతరం మంత్రి సత్యకుమార్, జిల్లా ఎస్పీ రత్న, తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ర.భ. శాఖ బంగ్లాల్లో ఉచిత శిక్షణకు ఎంపికైన అభ్యర్థులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను మరింతగా విస్తరించి మరిన్ని సేవలను అందజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అకాడమీ ఛైర్మన్ లక్ష్మయ్య, సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, ప్రతినిధులు రామ్మూర్తి, నరేంద్ర, సోము, కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.